బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు

ఖమ్మం, జనవరి 5: బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా యువజన నాయకులు బులుసు మురళీ కృష్ణ, షారుక్ అర్పత్ ఆధ్వర్యంలో ఆదివారం బాలింతలు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా తాతా మధుసూదన్ బాధ్యతలు స్వీకరించి ఆదివారం నాటికి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూత్ నాయకులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి, ఎన్ఎన్ఎస్పీ క్యాంపులోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సద్దాం షేక్, యూత్ విభాగం సభ్యులు మునఫ్, గుత్తా ప్రణయ్, కోమటిల్లి సాయి కృష్ణ చైతన్య, పసునూటి సురేష్, కంచర్ల సాయికుమార్, అభినవ్, నాని, కోనపర్తి గోపీనాథ్, విష్ణు, భరత్ దరి, మనోజ్, ప్రజ్ఞాపూరం గణేష్, అయుబు ఛాయా, రాజు, శ్రీధర్, సన్నీ, అజిత్, చాణిక్య, గోపి, సోహెల్, హిమం, నిజాముద్దీన్ పాల్గొన్నారు.

దూర విద్యా కేంద్రాన్ని సందర్శించిన స్టేట్ కోఆర్డినేటర్

మాట్లాడుతున్న సంక్రాంతి రవికుమార్

వైరాటౌన్, జనవరి 5: స్థానిక క్రాంతి జూనియర్ కళాశాలలోని ఇంటర్ దూర విద్యా కేంద్రాన్ని స్టేట్ కోఆర్డినేటర్ ఆర్.జ్యోతి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పాపారావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువు మానేసిన వారి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఇది రెగ్యులర్ ఇంటర్‌తో సమానమని అన్నారు. ప్రతి ఆదివారం నిర్వహించే తరగతులకు హాజరై తమ యొక్క నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. ఈ విద్యాసంస్థల్లో చదివిన పూర్వ విద్యార్థులు గత సంవత్సరం 90% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అందుబాటులో ఉన్న క్రాంతి జూనియర్ కళాశాల దూర విద్యా కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, అసిస్టెంట్ కోఆర్డినేటర్ కృష్ణారావు, లింగారావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న లారీ డ్రైవర్ల సమ్మె

మధిర, జనవరి 5: మధిర పట్టణంలో లారీ డ్రైవర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డ్రైవర్ల సమ్మె కొనసాగుతుంది. ఆదివారం లారీడ్రైవర్లు ప్లకార్డులు పట్టుకొని మధిర పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదలతో జీవనం సాగించడం సాధ్యం కావడం లేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా లారీడ్రైవర్ల జీతాలను వారికి ఇస్తున్న కమీషన్లు పెంచాలని లారీ యాజమాన్యాలను డిమాండ్ చేశారు.

ఇంగ్లీషు ఒలింపియాడ్ కారుణ్య ప్రతిభ

సత్తుపల్లి టౌన్, జనవరి 5: సత్తుపల్లి మండల స్థాయిలో ఇంగ్లీషు ఒలింపియాడ్‌కు జరిగిన పోటీల్లో తుంబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కారుణ్య విజేతగా నిలిచి ప్రథమ బహుమతి సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దయాకర్‌రెడ్డి తెలిపారు. కారుణ్యను, ఆంగ్ల ఉపాధ్యాయుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావును ఎంఈవో రాజేశ్వరరావు అభినందించారు.

ఆరుగురిపై కేసు నమోదు

మధిర,(చింతకాని)జనవరి 5. చింతకాని మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన ఆరుగురిపై స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎసై నాగులామీరా ఆదివారం తెలిపారు. గ్రామానికి చెందిన ఉప్పల లక్ష్మయ్య, ఉప్పల కృష్ణ ఇద్దరు అన్నదమ్ములు. వీరికి పొలం సరిహద్దులకు సంబంధించి కోన్నేళ్లుగా వివాదం నడుస్తుంది. ఇంట్లో పెంపుడు కోళ్ల విషయంలోఆదివారం మరోసారి వివాదం తలెత్తింది. ఇరువురు కర్రలతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో లక్ష్మయ్యకు తీవ్ర గాయలు కావడంతో 108 వాహనం ద్వారా ప్రభుత్వ అస్రత్రికి తరలించారు. ఘటనపై ఇరువురు ఫిర్యాదు చేసుకోవడంతో కేసులు నమోదు చేసినట్లు ఎసై నాగులా మీరా తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

వేంసూరు, జనవరి 5: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందగా మరో వ్యక్తికి గాయాలైన ఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్ అబ్జల్(20) సత్తుపల్లి మిస్ట్ కళాశాలలో బీ-ఫార్మసీ చదువుతూ సత్తుపల్లి పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో పెద్దనాన్న దగ్గర ఉంటున్నాడు. నూజివీడులో ఉంటున్న తన తల్లి దగ్గరకు చూసేందుకు బుల్లెట్‌పై సత్తుపల్లి నుంచి వెళ్తుండగా మండల కేంద్రంలోని భరత్ పెట్రోల్ బంకులో నుంచి టీవీఎస్ మోపెడ్‌పై వస్తున్న రావిరాల నాగేశ్వరరావును ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో అజ్జల్ తలకు, నాగేశ్వరరావు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను 108 వాహనం ద్వారా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అజ్జల్ మృతి చెందాడు. నాగేశ్వరరావును మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరప్రసాద్ తెలిపారు.

కోడి పందేలు నిర్వాహకుల అరెస్ట్

ఎర్రుపాలెం, జనవరి 5: కోడి పందేలు నిర్వహిస్తున్న వారిని అరెస్ట్ చేసిన ఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని రామాపురం గ్రామంలో కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో ఎస్ఐ వెంకటేశ్ తన సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేశారు. రెండు కోళ్లను, ఏడుగురు పందెం రాయుల్లను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఘటనా స్థలంలో ఏడు సెల్‌ఫోన్లు, రూ. 8,600 నగదు, ఆరు బైకులను సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సీపీఐ నాయకుడి విగ్రహావిష్కరణ

ఖమ్మం రూరల్, జనవరి 5: మండలంలోని చింతపల్లి గ్రామంలో సీపీఐ నాయకుడు తోట రామయ్య వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని పార్టీ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు ఆదివారం ఆవిష్కరించారు. నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, మిడకంటి చిన్న వెంకటరెడ్డి, సిద్దినేని కర్ణాకర్, పుచ్చకాయల సుధాకర్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

ఖమ్మం రూరల్, జనవరి 5: మండలంలోని పెద్దతండా ఏరియా సాయిగణేష్ నగర్‌లో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలను కాలనీ అభివృద్ధి కమిటీ నిర్వహించింది. సుమారు 200 మంది మహిళలు తీరొక్క ముగ్గులు వేశారు. విజేతలను న్యాయ నిర్ణేతలు విశ్వరాణి, అన్నపూర్ణ, కైసర్ ఎంపిక చేశారు. బహుమతులను అసోసియేషన్ బాధ్యులు పోట్ల శ్రీనివాసరావు, బైరెడ్డి నరేందర్‌రెడ్డి ప్రదానం చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సేవాలాల్ మహరాజ్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

సేవాలాల్ మహరాజ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీఎస్పీ చంద్రభాను

ఖమ్మం సిటీ, జనవరి 5 : ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం సేవాలాల్ మహారాజ్ పేరుతో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను నాయక్ ఈ టోర్నీని ప్రారంభించారు. తొలుత సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సేవాలాల్ పేరుతో వరుసగా రెండోదఫా క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం గర్వకారణమన్నారు. జడ్పీ సెంటర్ నుంచి పటేల్ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించి ధూంధాం ఆటాపాటలతో అలరించారు. క్రికెట్ టోర్నీలో భాగంగా ప్రథమ బహుమతి రూ.50 వేలను డాక్టర్ సుష్మలత, ద్వితీయ బహుమతి రూ.30 వేలను డాక్టర్ వెంకన్న, మూడో బహుమతి రూ.10 వేలను ఆర్ఎస్ఐ గాంధీనాయక్ ప్రకటించారు. కార్యక్రమంలో నిర్వాహకులు బాలాజీ, రవినాయక్, బానోత్ కిషన్‌నాయక్, డాక్టర్ భవసింగ్, డాక్టర్ హరికుమార్ డాక్టర్ దేవేందర్, దేవేందర్ శ్యాంకుమార్, డాక్టర్ ప్రేమ్‌కుమార్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ లక్ష్మణ్ సింగ్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ అరుణ్, డాక్టర్ రంగారావు, డాక్టర్ రవీందర్, డాక్టర్ చందు, డాక్టర్ కృష్ణ, డాక్టర్ మోహన్, డాక్టర్ చంద్రబోస్, గణేష్ నాయక్ పాల్గొన్నారు.

గంగపుత్రుల క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడుతున్న మేయర్, ప్రసన్న కృష్ణ

ఖమ్మం, జనవరి 5 : గంగపుత్రులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారికోసం ప్రత్యేకంగా ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేయడమేకాక అధికలాభాలు పొందేలా సహకారం అందిస్తుందని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని ఒక హోటల్‌లో జరిగిన సమావేశంలో గంగపుత్రుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గంగపుత్రులు అన్నిరంగాల్లో రాణించాలని కోరారు. మత్స్యశాఖ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ గంగపుత్రులు ఐకమత్యంగా మెలగాలని సూచించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడప శ్రీహరి, జిల్లా అధ్యక్షుడు కన్నం ప్రసన్నకృష్ణ మాట్లాడుతూ మత్స్యకారులకు ఆసరా పింఛను వర్తింపజేయాలని, జిల్లా కేంద్రంలో గంగపుత్రులకు స్థలం కేటాయించాలని కోరారు. ఖమ్మం నగర గంగపుత్ర సంఘానికి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చేతి కృష్ణ, కార్యదర్శి డోలి శ్రీనివాస్, కోశాధికారి కందరబోయిన మురళికి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తుమ్మల యుగంధర్, దేశబోయిన సురేష్, కార్పొరేటర్ కన్నం వైష్ణవి, జిల్లా గంగపుత్ర సంఘం కోశాధికారి పెద్దపల్లి సుధాకర్, యూత్ ప్రధాన కార్యదర్శి దేశబోయిన సురేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాక ఓంప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి పాకాల ఉపేందర్, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు అంబటి సుధాకర్, నాయకులు దేశబోయిన తిరుపతయ్య, వంగాల వెంకట్, చింతల మల్లేశం, సుదర్శన్, రమేష్, శ్రీనివాస్, అంజయ్య పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

సత్తుపల్లి టౌన్, జనవరి 5: మూడున్నర దశబ్దాలనాటి పూర్వ విద్యార్థులు ఆదివారం సత్తుపల్లిలో శ్రీబండిశోభనాచలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలుసుకున్నారు. 1989-90లో 10వ తరగతి చదివిన విద్యార్థులు మూడున్నర దశబ్దాల తరువాత కొందరి మిత్రుల చొరవతో ఏర్పాటు చేసిన వేదిక ఒక పొండేషన్ ఏర్పాటుకు నాంది పలికింది. ఒకరొనొకరు చూసుకుని ఆనందంతో పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. స్నేహితులు ఇబ్బందుల్లో ఉంటే ఆదుకునేందుకు ఒక పొండేషన్ ఏర్పాటు చేసుకుని ఆ కుటుంబాలను ఆదుకుకోవాలని నిర్ణయించారు. అంతేగాక మిత్రుల కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు రూ.10వేలు అందించాలని పొండేషన్ తీర్మానించింది. పూర్వ విద్యార్థి వీరపనేని అప్పారావు(బాబీ) రూ.లక్ష ఫౌండేషన్‌కు ప్రకటించారు. మిగతా స్నేహితుల బృందం తరుపున ప్రతి నెలా రూ.10వేలు ఫౌండేషన్‌కు జమ చేసేలా నిర్ణయించారు. ఈ ఫౌండేషన్ కమిటీకి అధ్యక్షుడిగా చింతల పాటి శ్రీనివాసరావు వ్యవహరించనున్నారు. ముఖ్యఅతిథిగా బుల్లితెర నటుడు ఎన్ఎన్ చక్రవర్తి హాజరవ్వగా, బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమ్మేళనంలో రత్తల వెంకటేశ్వరావు(ఆర్‌వీఆర్), బట్రా శ్రీనివాసరావు, ఎండీ ఆయూబ్‌ఖాన్, మోమిన్‌పాషా, రామిశెట్టి శేఖర్, కూసంపూడి మధు, ఎండీ యాసీర్, తోకల శ్రీనివాసరావు, షాజహన్, గుంగుల యుగంధర్, అత్తిలి శ్రీనివాసరావు, దేవదానం పాల్గొన్నారు.

పేదల విద్య పట్ల వివక్ష వీడాలి

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 5 : కేజీబీవీ పాఠశాలలో విద్యను బోధించే ఎస్ఎస్ఏ ఉద్యోగులు తమ డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న సమ్మెతో విద్య కుంటుపడిందని, పేదల విద్య పట్ల ప్రభుత్వం వివక్ష విడనాడాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. నాయకులు శివనాయక్, వంశీ, హరికృష్ణ పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంగళరావు..

టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంగళరావును ఆదివారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా కోటేశ్వరావు ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యదర్శి విజయ్ మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడి, సర్వీస్ రూల్స్ వర్తింపచేయాలన్నారు. నాయకులు నాగిరెడ్డి, మనోహర్‌రాజు, ముత్తయ్య పాల్గొన్నారు.

మహిళా కళాశాల విద్యార్థినుల ప్రతిభ..

ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు జిల్లాస్థాయి ఎన్ఎస్ఎస్ యువజనోత్సవాల్లో ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. సాంస్కృతిక సాహిత్య విభాగాల పోటీల్లో డ్యాన్స్‌లో ప్రథమ బహుమతిని సాధించారన్నారు. విద్యార్థినులను అధ్యాపకులు అభినందించారు.

చదరంగంలో సత్తా చాటిన విద్యార్థులు

సత్తుపల్లిటౌన్, జనవరి 5: జోనల్ స్థాయిలో జరిగిన చదరంగం పోటీల్లో సత్తుపల్లి బాలికోన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. శనివారం సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కలాశాల ఆధ్వర్యంలో జోనల్ స్థాయిలో నిర్వహించిన చదరంగం పోటీలకు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో 10 మందిని విజేతలుగా నిలవగా సత్తుపల్లి బాలికోన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. పీ జహ్నవి ప్రథమ, పీ లాస్య నాల్గవ, ఎస్‌డీ సన 5వ, కె జెస్సీ 6వ, కె ధనవర్ష 9వ స్థానాల్లో బహుమతులు కైవసం చేసుకున్నారు. క్రీడాకారులను, శిక్షణ ఇచ్చిన పీడీ శ్రీదేవిని ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు, సహ ఉపాధ్యాయులు అభినందించారు.

ఆలయ కమిటీ ఎన్నిక

కారేపల్లి, జనవరి 5: మండల పరిధిలోని సామ్యతండాలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా గ్రామస్తులంతా కలిసి 21మంది సభ్యులతో కలిసి కమిటీని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా ధరావత్ కళ్యాణ్, గౌరవ అధ్యక్షుడిగా భూక్యా సక్రియా, ఉపాధ్యక్షుడిగా లావుడియా నాగేష్, గుగులోత్ రాంబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

బోనకల్లు, జనవరి 5: మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పవన్‌కుమార్ మాట్లాడుతూ.. ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆకిన పవన్, వెంగళ ఆనందరావు, తూము రోషన్, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

మధిర(చింతకాని) జనవరి5: మండలంలోని నాగిలిగొండ గ్రామంలో అక్రమంగా ఇంటి స్థలంలోకి ప్రవేశించిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎసై నాగులామీరా ఆదివారం తెలిపారు. గ్రామానికి చెందిన జమ్ముల కృష్ణారెడ్డికి చెందిన ఇంటి స్థలంలోకి అదే గ్రామానికి చెందిన కొనకంచి మధుసూధన్, లక్ష్మి ఆదివారం అక్రమంగా ప్రవేశించి చంపుతామాని బెధిరించారని పోలీసు స్టేషన్‌లో కృష్ణారెడ్డి పిర్యాదు చేయగా ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎసై తెలిపారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

ఖమ్మం వ్యవసాయం, జనవరి 5 : ఖమ్మం నగరంలోని వర్తకసంఘం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌కు చెందిన యశోద ఆసుపత్రి వైద్యులు వైద్యశిబిరం నిర్వహించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 260మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు పాలగడుగు కీర్తి, చైతన్య, బొల్లికొండ శ్రీనివాసరావుతోపాటు లయన్స్ గెల్లా శ్రీరాం, మల్లికార్జున్, విశ్వేశ్వరరావు, దుర్గానాగేశ్వరరావు, గోవిందరావు, వెంకయ్య, గిరి పాల్గొన్నారు.

చెస్ టోర్నమెంట్‌లో జిల్లాస్థాయి ప్రథమం

సత్తుపల్లి, జనవరి 5: వీకింగ్స్ చెస్ అకాడమీ నిర్వహించిన తాళ్లూరి సుధాసౌందర్య మెమోరియల్ ట్రస్టు చెస్ టోర్నమెంట్ సత్తుపల్లి జోనల్ స్థాయి చదరంగం పోటీలు మండల పరిధిలోని సాయిస్ఫూర్తి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గంగారంలో నిర్వహించారు. ఈ పోటీల్లో 11 సంవత్సరాల బాలుర విభాగంలో సత్తుపల్లి వాణీ విద్యాలయానికి చెందిన కుంటుకు వనజిత్ జోనల్‌స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకున్నాడు. ప్రథమ బహుమతి గెలుచుకున్న వనజిత్‌కు వీకింగ్స్ అకాడమీ డైరెక్టర్ కిరణ్‌కుమార్, సాయిస్ఫూర్తి కళాశాల డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతి అందజేశారు. వనజిత్‌ను వాణీ విద్యాలయం కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వంశీకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

యువకుడు గల్లంతు

పెనుబల్లి, జనవరి 5: కల్లూరు మండల పరిధిలోని ఓ యువకుడు ఎన్ఎస్పీ కాలువలో గల్లంతైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. కల్లూరు మండల పరిధిలోని పడమర లోకవరం వద్ద సెల్ఫీ దిగుతూ కాలువలో జారిపడి గల్లంతయ్యాడు. గమనించిన స్థానికులు కుటుంబసభ్యులకు తెలపడంతో పోలీసులు రంగంలోకి దిగి గాలింపు చేపట్టారు. గల్లంతైన శివ కల్లూరు ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండ్ఈయర్ చదువుతున్నాడు.

తలసేమియా చిన్నారులకు వితరణ

తలసేమియా చిన్నారులతో భారవి, వైద్యులు

ఖమ్మం సిటీ, జనవరి 5 : తలసేమియా చిన్నారులకు పది ఐరన్ చిలేషన్ ఇంజక్షన్ మిషన్లు అందిస్తామని ఓలివ్ క్రిఫ్టో సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత గాదె భారవి తెలిపారు. ఆదివారం ఖమ్మం నగరంలోని రితన్య ఆసుపత్రిలో సంకల్ప స్వచ్ఛంద సంస్థ తలసేమియా డే కేర్ సెంటర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా భారవి మాట్లాడుతూ చిన్నారులు రక్తం ఎక్కించుకున్న అనంతరం వారి శరీరంలో పెరిగే ఐరన్‌ను తొలగించేందుకు మాత్రల కన్నా ఇంజక్షన్‌లు ఉత్తమం అని వైద్యులు సూచిస్తున్నారని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తమ కంపెనీ నుంచి పది మిషన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. సంకల్ప బాధ్యులు ప్రొద్దుటూరి రవిచంద్ర మాట్లాడుతూ ప్రతి 15 రోజులకోసారి రక్తం ఎక్కించిన తర్వాత పెరిగే ఐరన్‌ను తగ్గించేందుకు ఐరన్ చిలేషన్ ఇంజక్షన్లు ఇస్తున్నామన్నారు. దాదాపు ఎనిమిది గంటలపాటు మందు ఎక్కిస్తామని, ఒక్కో మిషన్ ధర రూ.45 వేలు ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డీ నారాయణమూర్తి, సంస్థ బాధ్యులు పీ పావని, పీ అనిత, పీ ఉదయ్ భాస్కర్, గౌతమ్ పాల్గొన్నారు.

హామీలను నిలబెట్టుకోలేని కాంగ్రెస్ : లింగాల

మధిర, జనవరి 5: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆరోపించారు. ఆదివారం ఆయన 'నమస్తే'తో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రైతు భరోసాపై మాట తప్పి రైతులను దగా చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని మాయమాటలతో హామీలు ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను మరిచిపోయిందన్నారు. రైతులు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి సర్కార్ యావత్ రైతాంగాన్ని మోసం చేస్తున్నారని వివర్శించారు. అధికారంలోని వచ్చినప్పటి నుంచి ఏడాది పాటు కాలయాపన చేసిన రేవంత్ ఇప్పుడు కోతలు, కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. రైతు భరోసాకు కోత పెట్టి ప్రతి రైతన్నకు రేవంత్ సర్కార్ గుండె కోత మిగిల్చిందని అన్నారు. రైతు భరోసాపై మాట తప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ సర్కార్ మోసాలను ప్రతిఘటించాలి : సండ్ర

సత్తుపల్లి టౌన్, జనవరి 5: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మండిపడ్డారు. ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనను ప్రజలతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మోసానికి వ్యతిరేకంగా రైతాంగానికి సంఘీభావంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన చేపడుతున్నట్లు ఆయన వివరించారు. తల్లాడ మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరిగే నిరసనలో పాల్గొంటున్నట్లు తెలిపారు. సత్తుపల్లి, వేంసూరు, కల్లూరు, పెనుబల్లి మండలాల్లో పార్టీ బాధ్యులు కూడా నిరసన కార్యక్రమాలు చేపట్టాలను ఆయన పిలుపునిచ్చారు.

మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

డోజర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లిటౌన్, జనవరి 5: సత్తుపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే లక్ష్యమని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం నూతనంగా కొనుగోలు చేసిన డోజర్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు పీపీటీ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సత్తుపల్లి మున్సిపాలిటీని మున్సిపల్ పాలకవర్గం, అధికారులు అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్మన్ తోట సుజలారాణి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందరావు, కమిషనర్ రవిబాబు, కౌన్సిలర్లు పద్మజ్యోతి, దూదిపాళ్ల రాంబాబు, కంటే నాగలక్ష్మీ, నాగుల్ మీరా, నాయకులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

సత్తుపల్లి, జనవరి 5: అనారోగ